ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 29.12.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ శాసన సభ, శాసన మండలి తొలి రోజు కార్యకలాపాల అనంతరం ఉభయ సభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి.
2. ప్రభుత్వ భూముల పరిరక్షణలో నిర్లక్ష్యంగా ఉండొద్దని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.
3. తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ నిర్వహించిన "బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్" పురస్కారాలను ఈ రోజు మంత్రులు ప్రదానం చేశారు.
4. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ రోజు, రేపు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుండి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

-----------------------

**సమావేశాలు – సంతాపం**

తెలంగాణ శాసన మండలి, శాసన సభ సమావేశాలు ఈరోజు ప్రారంభం అయ్యాయి. ఇటీవల మరణించిన సభ్యులకు ఉభయ సభలు నివాళులర్పించాయి. శాసన సభలో స్పీకరు గడ్డం ప్రసాద కుమార్, శాసన మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంతాప తీర్మానలను ప్రవేశపెట్టారు. పలు అంశాలపై చర్చించిన అనంతరం ఉభయ సభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి.

**జీఎస్**

-----------------------------

**బీఏసీ**

ఈ రోజు శాసన సభ, శానస మండలి వాయిదా పడ్డ అనంతరం శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన అసెంబ్లీ బిజిన  అడ్వైజరి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ బీర్ల ఐలయ్య, సభ్యులు హరీష్ రావు, పాయల్ శంకర్, అక్బరుద్దీన్ ఓవైసీ, కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు.

**జీఎస్**

----------------------

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులనీ వాటి పరిరక్షణలో నిర్లక్ష్యంగా ఉండొద్దని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈరోజు సచివాలయంలోని తన కార్యాలయంలో మరో మంత్రి అజారుద్దీన్, జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, స్మశానవాటికలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సంక్షేమం, ప్రజా అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాల కోసం వినియోగించవలసిన ప్రభుత్వ భూములను కొందరు స్వార్థప్రయోజనాల కోసం కబ్జా చేస్తున్నారని అన్నారు.

**జీఎస్**

---------------------------

**అవార్డులు**

తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ నిర్వహించిన "బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్" అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఈరోజు రవీంద్ర భారతిలో జరిగింది. ఈ కార్యక్రమానికి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి... పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై విజేతలను ప్రకటించి,అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలోనే ఎక్కడా లేని విధంగా

ఒక అద్భుతమైన ప్రయోగానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ ఎలా చేరుతున్నాయో ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను మన యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో పెట్టామన్నారు.

**జీఎస్**

---------------------

**గవర్నర్‌కు ఆహ్వానం**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జరిగే వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు, అధ్యయనోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఆలయ ఈవో వెంకటరావు, వేద పండితులు ఈ రోజు ఆహ్వానించారు. రేపటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఈ సందర్భంగా గవర్నర్ కు అందజేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను కూడా గవర్నర్‌కు అందజేసి వేద పండితులు ఆశీర్వదించారు.

**పీటీసీ – యాదాద్రి భువనగిరి**

------------------------

**నితిస్ నబిస్ సిన్హా**

బారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఈ రోజు ఢిల్లీలో ఆ పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హాను కలిశారు. తెలంగాణలో పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు.

**జీఎస్**

---------------------------

**జి రాంజీ ఉపాధి హామీ పథకం**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీ జీ రాం జీ పథకం వల్ల ప్రయోజనాలు పెరిగాయని జనగామ జిల్లా పెద్ద పహాడ్ గ్రామ సర్పంచి గద్ద చంద్రశేఖర్ ఆకాశవాణికి చెప్పారు.

**బైట్ చంద్రశేఖర్**

**పిటిసి జనగామ**

-------------------------------------

**Year Ender- Defence:**
ఈ ఏడాది కాలం దేశ అభివృద్ధి ప్రయాణంలో కీలక అధ్యాయంగా నిలిచింది. పాలనా విధానాలు ప్రగతిగా, సంకల్పం ప్రభావంగా మారిన కాలం ఇది. 'సంస్కరణల సంవత్సరం' -2025 సీరీస్ లో రక్షణ రంగంలో దేశ ప్రగతిపై ఈ రోజు ఒక నివేదిక వినండి.

**Voice Package:**
ఈ ఏడాది దేశం జాతీయ భద్రతా చట్రాన్ని మరింత స్థిరీకరించింది. ఉగ్రవాదంపై ఐదు పటిష్టమైన నిబంధనలని ప్రభుత్వం విస్పష్టం చేసింది. అవే-ఉగ్రవాద దాడులకు గట్టి స్పందన, అణ్వాయుధ ఒత్తిడులకు జెరో టాలరెన్స్, ఉగ్రవాదులు వారి మద్దతుదారులను ఒకేలా చూడటం, చర్చల్లో ప్రాధాన్యం, దేశ సార్వభౌమాధికారంపై రాజీలేని వైఖరి. ఆపరేషన్ సిందూర్ తో ఈ సంకల్పం చాలా ప్రస్ఫుటం అయింది. మే నెల్లో పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా దేశం అర్ధ శతాబ్దిలో అత్యంత కీలక సైనిక దాడులను నిర్వహించింది. దేశ సైనిక దళాలు పాకిస్తాన్ భూభాగంలోని తీవ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేసి, దాదాపు వంద మంది ఉగ్రవాదులను తటస్థీకరించాయి. పదకొండు పాకిస్తానీ వైమానిక స్థావరాలను ప్రెసిషన్ తో నాశనం చేశాయి. స్వదేశీ సామర్థ్యాలపై ఆధారపడటం వల్ల ఈ ఆపరేషన్ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్షిపణులు, రాఫెల్ ఫైటర్ జెట్‌లు, డ్రోన్‌లను దాడులలో ఉపయోగించారు. ఇది పెరుగుతున్న దేశ సాంకేతిక బలాన్ని ప్రదర్శించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**(BYTE- నరేంద్ర మోదీ)**

సంకల్పం, కార్యాచరణతో పాటు, దేశ రక్షణ సామర్థ్యాలు అపూర్వమైన వృద్ధిని సాధించాయి. రక్షణ ఉత్పత్తి లక్షా యాభై నాలుగు వేల కోట్ల రూపాయలు దాటింది. నాలుగు లక్షల ముప్పై వేల కోట్ల రూపాయల విలువైన రక్షణ కొనుగోళ్లకు అనుమతి లభించింది. యుద్ధనౌకలు, జలాంతర్గాములను ప్రారంభించడం మొదలు మేడ్-ఇన్-ఇండియా AK-203 రైఫిల్‌సను

ప్రవేశపెట్టడం వరకు ఈ ఏడాది స్వదేశీ పురోగతి గణనీయంగా జరిగింది. రక్షణ రంగంలో జరిగిన అనేక ఇతర పరిణామాలు జాతీయ భద్రత, వ్యూహాత్మక స్వావలంబనను మరింత బలోపేతం చేశాయి.

**MSL**

--------------------------------

**వనపర్తి జిల్లా**

లక్ష్యసాధనకు వైకల్యం అడ్డుకాదనీ,దృఢ సంకల్పం కలిగి పట్టుదలతో గమ్యం చేరుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఈరోజు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకలాంగులతో సమానంగా దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు.

**పీటీసీ - వనపర్తి**

--------------------------------

**జూ పార్క్**

క్రిస్మస్ సహా సాధారణ సెలవుల సందర్భంగా ఈనెల 23 నుండి 28వ తేదీ వరకు లక్ష మందికి పైగా సందర్శకులు హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌ను సందర్శించినట్లు డిప్యూటీ క్యూరేటర్ ఎం. బర్నోబా తెలిపారు. నిన్న ఒక్కరోజే జూ పార్క్‌ను దాదాపు 23వేల 44 మంది సందర్శించారని చెప్పారు. సందర్శకుల తాకిడిని ముందుగానే గ్రహించి అదనపు సిబ్బందిని, భద్రతా గార్డులను నియమించినట్లు పేర్కొన్నారు వన్యప్రాణులపై సందర్శకులలో మరింత అవగాహన తీసుకురావడానికి జంతు సంరక్షకుల టాక్ షో, అవగాహన ప్రదర్శన కూడా నిర్వహిస్తున్నారు.

**జీఎస్**

---------------------------------

**వాతావరణం**

బంగాళాఖాతంలో దక్షిణ ఆంధ్ర కోస్తా తీరానికి సమీపంలో ఒక ఉపరితల చక్రవాత ఆవర్తనం ఈ రోజు ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రంతెలియజేసింది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ రోజు, రేపు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుండి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.

**పీఎస్**

-----------------------------

**అసిఫాబాద్ జిల్లా**

అసిఫాబాద్ జిల్లాలో గత ఏడాది కంటే ఈ సంవత్సరం నేరాలు పెరిగాయని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ నీతిక పంత్ తెలిపారు. 2025 సంవత్సర నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2024 లో 1207 ఐపీసీ కేసులు నమోదు కాగా 2025లో 1934 కేసులు నమోదయ్యాయని చెప్పారు.

**పీటీసీ - ఆసిఫాబాద్**

---------------------------

**జగిత్యాల జిల్లా**

జగిత్యాల జిల్లాలోని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో రేపు వైకుంఠ ఏకాదశి వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కల్పిస్తామన్నారు.

**పీటీసీ - జగిత్యాల**

-----------------------------

**న్యూ ఇయర్**

ఆసిఫాబాద్ జిల్లా ప్రజలు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యాంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణం కావద్దని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ నితిక పంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం విధించిన ఆంక్షలను అతిక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసుల నిఘా ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.

**పీటీసీ - ఆసిఫాబాద్**

------------------------------

**కమిషనర్**

నూతన సంవత్సరంలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడటమే ప్రధాన లక్ష్యమని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లాలో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచి, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, మహిళల భద్రతకు షీ టీమ్స్, హెల్ప్ డెస్క్ లు బలోపేతం చేస్తామని, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక తనిఖీలు చేస్తామన్నారు.

**పీటీసీ - మంచిర్యాల**

----------------------